# బ్రతకలేని వాడు

కనోప్రెజు లక్ష్మీకాంతం

నిర్మలమైన వాతావరణంలోని నీలాకాశం చూపరులకు మనోహరంగా వుండడమేగాక అలా మెల్లగా వస్తూ చల్లని పిల్లతెమ్మెరలకు ఎలాంటివారి హృదయమైనా మెల్లగా దూదిపింజంలా తేలియాడక పోదు కానీ కానీ... కానీ, యిలాంటి ప్రకృతి రమణీయతకు కూడా సరిగా నోచుకోలేని అభాగ్యులు, అదృష్టహీనులు, యెంతో మంది లేకపోలేదు నాడూ, నేడూ గూడా యిలాంటి వారెంతోమంది కాలచక్రంలో తిరుగుతూ తిరుగుతూనే కాలప్రవాహంలో మునిగిపోతున్నారు. ఏమైనేండి! అసలం దాన్ని చూసి ఓర్వక పోవడమనేది మానవుడికేగాదు, ప్రకృతిమాతకు గూడా సరిపడదేమో! అందుకే కాబోలు అల్లనల్లన వచ్చిన నల్లని పయోధులు నీలాకాశాని కడ్డుగా నిల్చాయి. అందలి తేమగాలులు కొద్దిపాటి భారంగా వీస్తూ, శరీరానికి తాకి గిలిగింతలు పెడుతున్నప్పటికీ అలాంటి మధురానుభూతుల నెన్నడూ నిండుగా చవిచూడని రఘురామయ్య అందులోని పులకింత పట్టించుకోలేదు.

అతని మస్తిష్కమే అదోలా మారింది. లోకంలోని బాధలు, కష్టాలు అన్నీ ఒక్కసారిగా అతని ఎదలో చేరి, పెరిగిన ధగల బాధను పట్టుకోలేదు, ఎలాగో మిగిలిన ఆ కాస్త శరీరంలోని రక్తమంతా క్రమంగా పీల్చుకుంటూండగా, అందరి నోటా నిండైన విగ్రహమని పిలిపించుకున్న రఘురామయ్య ప్రదర్శనకు వాడుకోవచ్చునన్నట్లుగా వట్టి ఎముకలగూడులా మారిపోయాడు. బయటి వాతావరణాన్ని కళ్ళు బాగానే చూస్తున్నప్పటికీ మనసు మరోరకంగా ఆలోచనల్లోకి దూరింది.

'— జామాతా దశమగ్రహం కదూమరి. హుఁ... యీ మాట మరీ బిగుసుకుపోతుంది తను విద్యుత్ధర్మమో ఏం ఖర్మమో కాని యీ మశకమత్కుణాలు చూపుకు చిన్నగా అగుపించినా కూలినాలి చే కూడబెట్టిన ఆ వున్న రక్తాన్ని కాస్తా గుక్కగుక్కకు పీల్చి పీడిస్తాయి మనల్ని. శారీరకంగా మనం కొంత ఆరోగ్యం కోల్పోయినా యిచేనయం కాబోలు. అవును బయటి లోకంలో పాదం మోపితే చాలు. రంగురంగుల మనస్తత్వాల వ్యక్తులచే రకరకాల పీడింపులు. అంతా ధనగ్రాహకులే హుఁ... ఈ విశాలవిశ్వంలో ఆ దాహ మంటే తెలియనివారు నుచ్చుకైనా దొరకరేమో మరి ఐనా... ఎవరికుండ గూడదని! నాకు...నీకు...వాడికి ...పిడికి అంగరికీ. ఒకరినిమించి యింకొకరు అందరూ ఒక్కొక్కర్నందుకోలేని పరుగుల్దనే వారే..!

అల్లుడనే వానికి అమ్మాయిని అంటగట్టాలని నిర్ణయించుకుంటే చాలు అనిర్ణయింపులోనే బేరం చేయాలి. గుత్తబేరంగా కన్పించేవి కొన్నైతే విడివిడి ధరల్లో లభించేవి మరికొన్ని. చదువు, సంస్కారం లేశమాత్రం లేకున్నా సరే. ఆ ధర ఆకాశాన్ని అందుకుంటుంది. ఇహ... మిగతావాళ్ళ విషయం వేరేననుకోండి. చదువుకుంటారన్న మాటేగాని యోచించాల్సిన అవసరముండదు వాళ్ళకు ఐనా, యీ కట్నమనేది ఎవరిని, ఏవిధంగా అడగాలనే ఆలోచనే ఏ మహానుభావుని బుర్రలోకి దూరదు కాబోలు. కట్నం తీసుకోడం నేరమంటూ బయట స్టేజీమీద వుపన్యాసం దంచే వారే చాటున వేలుపట్టిస్తుంటారు గదా! ఆ మాట వేరు మరి హుఁ... సంతలో కోడెల బేరంలా తయారవుతోంది రానురాను. మా అమ్మాయికో అబ్బాయి కావాలంటే చాలు ఎన్నివేలు పొడతావంటాడు.

[తరువాయి 16 వ పుట]

[ 5వ పుట నుండి ]

# బ్రితకలేనివాడు

ఎదుటి పెద్దమనిషి ఇలాంటప్పుడు నలుగురాడపిల్లలున్న నాలాంటివాడి అవస్థ వ్చ! ఏమో! అదే నలుగురు కొడుకులుంటేనా! ఐట్లుకు ఐదో, పదో, లేదా పాతిక వేలచొప్పున తమ ఆస్తిని లెక్కేసుకుంటాడు. ఏమధర 'యింతా' అని అట్టి ముక్కమీద ఓ మాస్టరు అంకెలతో దొడ్డుగా వ్రాసి ముందు ముందు మెడలోగూడా వ్రేలాడదీసుకునేట్టుగా వుంది. లేకుంటే మాత్రం...... పెద్దమ్మాయి పెద్దదై కూర్చుంది గదా! ఎలాగో అప్పోసప్పోచేసి ఆ మూడు ముళ్ళు కాస్తా వేయిందామనుకుంటే యిదేంఖర్మ ఎక్కడాపొత్తె కుదర్దు అమ్మాయికేం సలక్షణంగావుంది అనే సంగతి తనింట్లోతప్ప చేసుకునే వారికా సంగతే అనవసర మన్నట్టుగావుంది అమ్మాయి విషయం తర్వాత ముందబ్బాయి విషయం, కోరికలు వగైరాలు తెలుసుకోవయ్యా ఇదోరకం పెళ్ళివారు వెధవపంతులొష్కరీవీడూను. వీడికూతు రెవడికావాలయ్యాటోడి. మాఅబ్బాయి 'బిపిసి' తో 'పియుసి'తో వున్నాడు. వచ్చే సంవత్సరం ఎలాగూ మెడిసిన్ కెళ్తాడుగదా! సంబంధాలకేం ఖర్మ కో-అంటే కోట్లు వేలిస్తా— మంటూ యింటిచుట్టూ తిరుగుతారు. అయనకొచ్చేదే బోడిజీతం ఇక అయనే మిస్తాడయ్యాకట్నం-' వెకిలిగానవ్వులు. రాయబారంగా వెళ్ళివచ్చిన సుందరయ్య చెప్పలేనన్నట్టుగా బలవంతంగా చెప్పిన ఆ మాటలు తనగుండెల్లో వాడి గునపాల్లా గుచ్చుకున్నాయి. మరుగుతున్న నూనెలో అమాంతంగా తనను దింపినట్టైంది "హూ...! బోడి జీతమే అవును న్యాయంగానే చెప్పారు పాపం తనేకాదు తనలాంటివాళ్ళు లక్షలకు లక్షలు చావలేక బ్రతుకెళ్ళబోస్తుకుంటున్న యెంతోమంది యిలాంటి బోడజీతగాళ్ళే కానీ...... పట్టపగలే దోపిడి చేసే అగోముఖ వ్యాఘ్రాలు కాదు. నిలువునా ప్రాణాలుతోడేసే నరరూప రాక్షసులూ కాదు. పదవులకోసం ప్రాకులాడే పెద్దమనుషు లంతకూ కాదు అవును... అందరూ కార్లలో షికార్లకెళ్ళాలంటే— యిలాంటి బోడిజీతం అలాంటి అగ్రిష్టతో ఎప్పుడూ చేయి కలుపుకోదు—' క్షణంలో అదుకోలేదా బిగుసుకున్నా యూనిగంతాలు నిధి లేదు. నిరాశా, నిస్పృహాల్తో, గట్టిగా నిట్టూర్పువిడిచాడు

ఆలోచనల్లోంచి తేరుకున్నాడేగానీ అతని మనస్సింకా తేలికపడలేదు. ఏదో భరించరాని బరువునెత్తిన వున్నట్టుగా వుంది. అదోలా విచారంగా కూర్చుని తదేకంగా సీటిపంక చూస్తున్నాడు.

కొంతలో కొంత మేనుకోవచ్చు నటే నేసనథోవతి, కాస్త మంగమే లయి నా తెల్లని నిండుగు చేతులచొక్కా, నొసలున చిన్నకుంకుమబొట్టు, చెదిరిన జుత్తు, కాళ్ళకు కొంతపని నేర్చుకున్న జాపతు పాడితో చేయించిన తోలు చెప్పులు,— పరధ్యానంగా కూర్చున్నాడు రఘురామయ్య

ఎలాగోచిక్కిన ఓసంబంధాన్ని జిగిగి జారవిడుచుకోవద్దనే వుద్దేశ్యములో మొతకో అంతకట్నాలు, కానుకలు వగైరాలన్నీ మాట్లాడుకుని, వచ్చే మాసంగాక ఆపై మాసమని వివాహం గూడా ఖాయంచేసుకున్నాడు. కొద్దిగా భారం తగ్గిందనుకుని చిన్నగా నిట్టూర్పు విడిచారు భార్యాభర్తలూను.— ఇప్పుడింకోసమస్య— డబ్బుకావాలి! అవును కావాలి!! "తెలిసినవారివద్దకెళ్ళి అప్పు పుట్టించండి..." "అవుననుకో! మనకిచ్చేవాడెవడూ అని!" అలాంటి సాధుడనే వాడుంటేనా... మరి."

"మీరలా మరీ నిరసంగా ఆలోచిస్తుంటే యెలా చెప్పండి"

"ఇదిగో, మరి నన్నేంచేయమంటావు చెప్పు"

"నేంచెప్పేదేముంది ఏమిటండి సంగతా! మీ యింట్లో కాస్త వుంది గదా యీ డబ్బు తీసుకోమని ఎవరూ నంచిముందేమని పిలవరు. అది గాకుండా విడిచి అంగిలేసే యిప్పటి యీరోజుల్లో అడగిందేగాని ఎవరు ఇవ్వరు. ఐ...నా.. గొప్పకపోయినా ... వుంది గానీ యింకేన్న సమ్మెడుతే! ఈ సంగతుకొచ్చే డబ్బులీని వల దెక్కడికైనా వళ్ళిరండి: పెళ్ళిరోజులొస్తే దూరం లేవు" అనేమాటతరి బ్రతిమిలాడుతున్న ధోరణిలో అంటూనే పైటను భుజాలనిండుగా కప్పుకుంటూ యింట్లోకెళ్ళింది రఘురామయ్యగారి అర్ధాంగియైన సుభద్రమ్మ.

"సరే తనువెళ్ళడం తప్పనిసరి" తలను పైకెత్తి ఆలోచిస్తూనే యింటికప్పుకేసి చూశాడు ఎంతో ఓర్పుతో నేర్పుతో అల్లుకున్న సాలెపురుగు ఎదురుగా ఓమూలభాగాన నను చూడమన్నట్టగావుంది. అదేకాదు. ఇంకా అలాంటి సాలెగూళ్ళలోని తెగినదారాలు క్రిందికి వ్రేలాడబడివున్నాయి అక్కడక్కడ రెండువైపులా చిరిగినదారాలు బయటికి వూగుతోన్న గోనె పట్టుకట్టిన వాలుకుర్చీలో కూర్చున్న రఘురామయ్య, చటుక్కునేదో మదిలో మెదిలిన వాడిలా పదిలంగా అందులోంచి లేచి కండువా భుజంపై కేసి జోళ్ళు తొడుక్కుంటూనే బయటికెళ్ళాడు.

అభిమానం అడ్డొస్తున్నా విధిలేక అప్పుల వేట ప్రారంభించాడు.

"నమస్కారమండీ వెంకటేశ్వర్లు గారూ.........ఊఁ......"

"ఓ! నమస్కారం నమస్కారం ఆఁ? ఎటో బయల్దేరినట్టున్నారే!" పేపర్లోకి దూరివున్న తలను సరిగా నైనా పైకెత్తకుండానే మాట్లాడిన ఆధోరణి దూదికంటెను తేలిగ్గా అనిపించింది. రఘురామయ్యకు ఆదరాభిమానాలు అపగించింతైనా లేవంది? వెంకటేశ్వర్ల నకుండానే అతనికెదురుగావున్న బల్లపై కూర్చుంటూ చిన్నగా శ్వాసవదిలాడు.

నిముషాలు దొర్లుతున్నా యే పలుకూ లేని అతన్నిజూచి తిరిగి తనేపని గల్పించుకుని యేదో మాట్లాడ నారంభించాడు రఘురామయ్య. తనే లోకాభిరామాయణం చెప్పుకుపోతున్నా ముక్తసరిగా 'ఊఁ' గొడ్తున్నాడే తప్ప 'ఆఁ...అవును కాదూ' లాంటియే జవాబుమాటగూడా ఆ నోటంట వెల్లని వెంకటేశ్వర్లను జూస్తుంటే తనకుతనే యేదో వెలితిగా పీలయిన రఘురామయ్య సంభాషణకు ఫుల్‌స్టాప్ పెట్టి (లోనేదో ఆత్మలాంటిది వద్దని వారించినా వినకుండా, అభిమానం అడ్డొస్తున్నా తప్పించుకుని) 'చల్లకొచ్చి ముంత దాచడమెందుకని' తనువచ్చిన పనేదో మెల్లగా చెప్పుకొచ్చాడు పెళ్ళి విషయం చెప్పినపుడు మాట వరుసకైనా 'భేష్! నీకేమోయ్, లక్షణంగా కన్యాదానం జేసున్నావ్. మొత్తానికదృష్టవంతుడివని ఎదుటివ్యక్తిగుండా వస్తుందనుకున్న జవాబు తన ఆలోచనను అబద్ధమనిపించింది.

"అబ్బే! పెళ్ళికేం తొందరొచ్చిందని అప్పుడే చేసేస్తున్నావోయ్. సరె! నీ యిష్టంగానీ...... యీమధ్య...... డబ్బు గుఱించి మరీ యిక్కట్టవుతుందోయ్ నాకు మాఆవిడ చెల్లెలుందే! ఆమె మఱిదిగారిదీ వారంలో వివాహమంటని యేదోకొంత నన్ను చేయూత నిమ్మనికోరితే మర్యాదకు తలూపాను అదే నా పీకమీద కొచ్చిందనుకో. పోని... ఆ గొడవ నీకెందుగ్గానీ, ప్చ్! లాభంలేదోయ్, ఇంకోచోట సర్దుకో. మరోమారు చూద్దామంటూనే" తిరిగి పేపర్లోకి తలదూర్చాడు వెంకటేశ్వర్లు.

"సరే! వస్తానోయ్. నమస్కారం" పిల్లిలా అడుగులేస్తూనే మెల్లగాబయటికొచ్చాడు రఘురామయ్య.

'ఆ లాభంలేద నేసంగతి తనకు తెలుసు అయినా ఆమాట అతనినోట విన్నపుడు ఛాతీపైన ఎవరో బలంగా గుద్దినట్టనిపించింది. బాల్యమిత్రుడనే అభిమానం కొద్దీ వెలితే, ఆ గౌరవం అతనివద్దెక్కడిది? డబ్బులో తనతో సమానమైన వారితోనే మాట్లాడ్డమొక మర్యాదా ......? హుఁ? ఐతే కావచ్చు మరి. తనకెలా తెలుసాసంగతి.'

ఆ రోజుకు చాలించిన రఘురామయ్య తిరిగి మరోచోటికై ప్రక్క గ్రామానికెళ్ళాడు

"నమస్కారమండీ డాక్టరుగారూ"

"ఆఁఆఁ... నమస్కారమండీ ఇలా కూర్చోండి, నేనిపుడే వస్తాన టూ" "కుర్చీకేసి చూపిస్తూనే యింట్లోకెళ్ళి ఓ ఐదు నిముషాల తర్వాత తిరిగి బయటికొచ్చాడు.

"ఆఁ ఏంసంగతండీ" అడుగుతూనే తీరుబడిగ్గాకూర్చుంటూ యేదో మ్యాగజైన్ ముందేసుకున్నాడు.

రెండు మాసాల|క్రితమే మీరిక్కడికి ట్రాన్స్‌ఫర్ మీద వచ్చారని తెలిసింది గానీ... నాకు రావడానికి టైంచిక్కలే దండీ?

"చాలాసంతోషం. ఆఁ.... మీరెక్కడుంటారు" ముఖంలో అదోమాదిరికళ.

'నేనీ ప్రక్క గ్రామంలోనే మిడిల్ స్కూల్లో H. M.గా పని చేస్తున్నానండీ. బహుశా మీరు నన్ను గుర్తుపట్టకపోవచ్చుననుకోండి, కానీ మీరు మాత్రం నాకుచాలాగుర్తు రామాయపాలెంలో నేను టీచర్‌గా వున్నపుడు మీరు నా స్టూడెంట్ గదూ!బహుశా జ్ఞాపకం రావచ్చుననుకోండి.' ఏదో అవ్యక్తానుభూతితో సగర్వంగా చెప్పాడు రఘురామయ్య.

"ఓహో! మీరా! నమస్కారమండీ. అబ్బ! చాలారోజుల తరువాతగానీ తిరిగి కలుసుకోడం జరిగింది."

"అవునండీ! మా విద్యార్థులెప్పుడూ యెక్కడఏంచేస్తున్నారోననే తహతహ మాకుండకపోదు. మా దృష్టెప్పుడూ వారిమీదే నుంటుంది మరి మేం మా చేతులారా ప్రత్యక్షంగా దేశానికే సహాయం చేయకున్నా ఒకప్పుడు మావద్ద చదువుకున్న మీలాంటి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులెందరో దేశ పురోభివృద్ధికి పాటుపడుతున్నపుడు నిజంగా మాకదేంతో గర్వకారణం. ఐనంత మాత్రాన మిగతా వారిపై చిన్నచూపు కాదనుకోండి. అయ్యో! అనవసరంగా మీకు శ్రమ కల్గిస్తున్నాను. కాకుంటే..."

"అబ్బే! అదేం లేదులెండి." ఉద్దేశపూర్వకంగానే అన్నాడు డాక్టరు.

"సరే! వెళ్ళొస్తానండిడాక్టరుగారూ" నవ్వుతూనే లేవబోయిన రఘురామయ్యను వద్దనివారించి కూర్చోబెట్టాడు.

కాసేపటికి యిద్దరూకలిసి బిస్కత్తులు తిని కాఫీ త్రాగారు.

"ఆఁ ఇప్పుడు చెప్పండి ఏంపనిమీద వచ్చారో...!" తీరుబడిగ్గా అడిగాడు డాక్టరు వేణు

"అవును. తనువచ్చిన పనేమిటో తేల్చుకోనేలేదు. ఏమనడగాలి! ఎలా అడగాలి!! ఛ... ఊర్కోడమే ఉత్తమం."

"ఏంమేస్టారు ఏమో ఆలోచిస్తు అడగండి. వీలుంటే తప్పకుండా నేం చేస్తాను మరి" వేయి ఏనుగుల బలంవచ్చినట్టయింది. రఘురామయ్యకు

"అడగాలనుకున్నాడు. ఊహుఁ... లోపలేదో ఆత్మలాంటిది వద్దని వారిస్తూంది అభిమానం అడ్డొచ్చి నిల్చుంటోంది. ఛ! కూడదనుకుంటూనే..." అబ్బే! ఏంలేదండీ! మీ సహాయం మాకెప్పుడూవుండాలిమరి. వస్తా" నంటూ లేచిన రఘురామయ్యకు "ఓ తప్ప

కుండా" అంటూ గట్టిధైర్యం చెప్పాడు వేణు

తను వెళ్ళినపనిగురించి ప్రస్తావించకుండానే డాక్టరులోని మాట మర్యాదకెంతోముదిసిపోయిన రఘురామయ్య తిరిగి లింగిశెట్టిపద్ద కెళ్ళాడు అప్పుకోరకుగాను మనిషి మంచిచెడూ యేదీ అవసరంలేకుండానే శెట్టిగారు తగినవడ్డీతో తనక్కావలసిన అసలూ-వడ్డీ రాబట్టుకుంటాడని తెలుసు. ఐనా... విధిలేదు. వెళ్ళకతప్పదు మరి.

"అమ్మాయిది పెళ్ళి వుందండీ ఓ ఐదొందలు అప్పుగా కావాలనీ..." నసిగాడు రఘురామయ్య.

"ఐదొందలా...! అబ్బో. అంత పెద్ద మొత్తమడిగితె యెలా చెప్పండి.."

"వెధవ అయిదొందలు, ఇంతకు పదింతలైనా పీడివద్ద నిల్వుండచ్చు గానీ యిది వీడి" రివాజై పోయింది.

'చూడండి శెట్టిగారూ! ఈవూరు తానికే మీరిలా శిలఅడ్డంగాతిప్పితే యెలా చెప్పండి మళ్ళీ తొందర్లోనే తీర్చేస్తానుగా'

'సరె! ఆ వస్తువేదో చూపించండి. మీరింతగా అడుగుతున్నారు గాబట్టి పెళ్ళివిషయం గదా అని మరి. అందుకే వృధాచేయకండా నాకు తెలిసినచోటికైనా పెల్లి అప్పుగా తెచ్చిస్తాను ఇక ...వడ్డీవిషయం... నీకు తెలిసిందేననుకుంటాను. ఈ ఐదొందలకు యాభై వుంచుకుని మిగతా నాలుగొందల యాభై యిచ్చేస్తాడతడుమరి.' సరేనా! అన్నట్టుగా చూశాడు శెట్టి.

ప్రస్తావనే సరికి నీరుకారిపోయాడు రఘురామయ్య తనేం పట్టుకొచ్చాడు గనక్క అసలేముంది మరి తేవడానికిని. "ఇదుగో శెట్టిగారు! తాకట్టి కోరకుగాను ఏమీ తేలేదను కోండి ఐనా ... ఇంతకాలంనుండి నన్ను చూస్తూనే ఉన్నారుగా ఆనాత్రం నసిగాడు రాఘవయ్య.

"ఆ...... ఎంతకాలం నుండి చూసినా యింకెంతకాలం చూసినా జీవితం గొర్రెతోకలా జెత్తెడే వుంటుందిలెండి ఐనా...... మీసంసారం తోటిపాటు ఆదాయమెందుకు పెరుగుతుంది మరి. ఈ విషయమెందుకు గాని యిదుగో పతులుగారు తాకట్టులేనిదే యీ రోజుల్లో అప్పుమాట ఎవరు చెవిన బెట్టరు, డబ్బు చేతికందందే కార్యం పెట్టికో కూడదయ్యా! ఐనా అప్పుడే యేం మునిగి పూయిందనంత తొందరపడావు సరే! అది నీయిష్టం గాని యివుడు నాను చి మాత్రం రూపాయలందవయ్యా! అ...... ఇక దయచేయ వచ్చు నన్నట్టుగా వేశే ఖాతా బుక్కులోకి చూస్తూ తనపనిలో లీనమయ్యాడు శెట్టి భుజ మీద కండువాను సవరించు కుంటూనే వెళ్ళొస్తానండీ అని చెబుతూ అక్కడనుండి లేచిన రాఘవయ్యకు వెనుక శెట్టిగారి నవ్వు విషపు తూటాలతో కొట్టినంత బాధ కల్గించింది,

"మనిషి-మాట ఈరోజుల్లో అనవసరం ఆశజూపందే అణాయెత్తు పని జరగడం కష్టం. హుఁ...... నాబోటి మాష్టార్లేం కర్మ లోకమేఅంత మరి కావడి బరువు మోసేవాడికి తెలుస్తుం దిగదూ తాకట్టు లేక డబ్బు లేదనే ద్వకుండా వెధవముండా కొడుకు అమ్మాయి పెళ్ళికేం తొందరొచ్చిందనంటాడా హుఁ..." కోపంతో గట్టిగా బిగుసుకొని పోయిన పెదాలు వెంటనే సారం లేకుండా పెడిన వ్వొకటి నవ్వాయి. అవునూ కోపాని కొచ్చి ప్రయోజనం వ్ఛ...! చచ్చిన పిదప పెద్ద మొత్తంలో శిలా విగ్రహం స్థాపించే నేటి సమాజం బ్రతుకున్నప్పుడు, అయ్యోపాపమనే సానుభూతైనా చూపదు న్యాయానికి కాలంకాదు లేకుంటేమాత్రం భగవంతుడు గూడా నన్నెందుకిలా పరీక్ష చేయాలి ఐనా... అంతా ఆ పరమాత్ముని లీలలే గదా మరి రెండు చేతులు జోడించి పైకెత్తి ఆకాశానికేసిచూస్తూ నమస్కరిస్తూనే నిరాశా నిస్పృహాల్తో గట్టిగా ఓ నిట్టూర్పు విడిచాడు రఘురామయ్య

రంగుమార్చుకొన్న ఆకాశం పచ్చి కుండలా మారింది. మందంగా వేస్తున్న గాలులు తేమలో చల్లగా వెలుతున్నాయి మబ్బులు పట్టిన ఆకాశం అప్పుడే చీకటి కమ్మేసింది, ఎక్కడో ఉరిమింది! ఉన్నట్టుండి ఒక్కసారి ఆరంభమైన జల్లుకు రఘురామయ్యలో చలనం కలిగి ఆలోచనల్లోంచి తేరుకుంటూనే భుజంపైని కండువాను నెత్తిపైన వేసుకుంటూనే వర్షం తగ్గేనా అదే ధోరణిలో పైకి చూసిన ఆయనగారి గుండెగుభేలుమంది బంకమట్టి ముద్దలా వున్న ఆకాశం నుండి అలాగే వద్తోంది వర్షం తగ్గు సూచనేమీ లేనందున ఆలాగే నడక సాగించాడు వర్షం ఉధృత మైతేంతే అతను పూర్తిగా తడసిన రఘురామయ్య భారంగా అడుగు లేస్తూనే వచ్చి ఓ చెట్టు నాశ్రయించి పైకండువాను పిండి ముఖం చేతులు మెడపై వున్న నీటిని తుడుస్తూ నిల్చున్నాడు మళ్ళీ గడగడమని ఉరుము తళుక్కుమని మెరుపు మేఘగర్జన మరీ చేరువౌతూ వర్షమిప్పుడప్పుడే వెలిసేట్టు లేనందున యింకాసేపు నిల్చోటమా వెళ్ళిపోవడమా అనేది యెటూ సరిగా నిర్ణయించుకోకుండానే మళ్ళీ భయంకరమైన ఉరుము అబ్బ! ఏమిటీ వర్షం విసిరిసిరి కొట్టూందే మరి ఇంకా చెట్టు దగ్గరికి జరిగాడు.

—మరీ మీదపడ్డట్టుగా సంహ గర్జనలాంటి ఉరుము ఏదో మెరుపు,

"అగరే! పిడుగు పడ్డట్టుందిరా!" దూరానెక్కడో ఉన్నజాలర్లు ఇట్టే సిగట్టారు.

కాలగర్భంలో నిముషాలు దొర్లుతునే వున్నాయి.

అనుకున్న పని అయింది కామోసు వేగాన్ని కాస్త తగ్గించుకుంది వర్షం,

గ్రామానికేసి వస్తూనే ఆ రేయ్ చెట్టు క్రిందెవరో పడినట్టున్నారోయ్ అనుకోకుండా అటుచూసి అరచినవాడి మాటకు అందరూ ఒక్కసారిగా అట్లు జూస్తూనే గబగబా చెట్టు కిందకెళ్ళారు

"అయ్యోపాప ! మాష్టారోయ్

"పాపం! పిడుగు దెబ్బ తీన్నట్టుంది

అప్పటికే మించిపోయింది ఎవరు ఏమీచేయలేకపోయారు.